

ఎలాంటి ధృవపత్రాలూ లేకుండా డబ్బులు ఇస్తామంటే

అనుమానించాలి

• కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు రేంజ్‌లోని (కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య) నాలుగు జిల్లాల ప్రజలకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ తెలిపారు. ఏ బ్యాంకు వారు కూడా ఒటిపిలు అడగరన్నారు. తెలియని వ్యక్తులు ఎవరు అడిగినా కూడా చెప్పకూడదన్నారు. ఎవ్వరికి షేర్ చేయకూడదన్నారు. తెలియని లింకులు క్లిక్ చేయకూడదన్నారు. డిజిటల్ అరెస్ట్‌లు అనేవి ఏమి లేవన్నారు. అవన్నీ సైబర్ నేరగాళ్ళు చేసే మోసాలన్నారు. అన్ లైన్ లో పెట్టుబడులు పెడితే అధిక మొత్తంలో డబ్బులు రెట్టింపు అవుతాయనే సైబర్ నేరగాళ్ళ మాటలు నమ్మి ప్రజలు మోసపోకూడదన్నారు. నకిలీలోన్ యాప్స్‌లో రుణాలు తీసుకోకూడదన్నారు. సులభంగా లోన్ పొందవచ్చని సామాజిక మాధ్యమాల ద్వారా లింకులు పంపుతారని, ఫోన్లు చేస్తారన్నారు. బ్యాక్ గ్రౌండ్ వెరిఫికేషన్ లేకుండా, ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండానే లోన్ ఇస్తామంటే అనుమానించాలన్నారు. మీకు తక్కువ మొత్తం లోన్ ఇచ్చి, భారీ మొత్తం తిరిగి చెల్లించమంటారు. లేకపోతే, మీ గాలరీ లోని ఫోటోలు అశ్లీలంగా మార్ఫింగ్ చేసి, మీ ఫోన్ లోని బంధువులకూ, స్నేహితులకు పంపుతామని బెదిరిస్తారన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే బాధిత ప్రజలు వెంటనే డయల్ 1930కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో www.cybercrime.gov.in ఫిర్యాదు చేయాలన్నారు.



మాట్లాడుతున్న కోయ ప్రవీణ్

ఎమ్మిగనూరులో సిపిఎం జిల్లా మహాసభలు

• 29న బహిరంగసభతో ప్రారంభం • జిల్లా సమగ్రాభివృద్ధిపై చర్చ • మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఈనెల 29, 30 తేదీలలో సిపిఎం 23వ జిల్లా మహాసభలు ఎమ్మిగనూరు పట్టణంలో నిర్వహించనున్నామని సిపిఎం జిల్లా కమిటీ ప్రకటించింది. ఈమేరకు మహాసభల గోపత్రికను కర్నూలు సుందరయ్య భవన్‌లో గోడపత్రికను విడుదల చేశారు. ఈనెల 29న ఎమ్మిగనూరులో ప్రదర్శన మహిరంగ సభ నిర్వహించనున్నామని, అనంతరం 30 వరకు మహాసభ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమాశేంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. ఆనంద్‌బాబు, ఎం.రాజశేఖర్, టి.రాముడు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గౌస్‌దేశాయి మాట్లాడుతూ ఎమ్మిగనూరులో ఈనెల 29న నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. విడుదలపాలకులు మారుతున్నా.. మారని విధానాల కారణంగా జిల్లా ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. అన్ని రకాల సమస్యల పరిష్కారం కోసం కర్నూలు జిల్లా సమగ్ర అభివద్ధి కోసం మరింత పట్టుదలతో పోరాడేందుకై ప్రజలను సమాయుత్తం చేయడానికి 23వ మహాసభలు దోహదపడుతాయని చెప్పారు. సిపిఎం నిబంధనావళిలో భాగంగా మూడేళ్లకోసారి మహాసభలు నిర్వహించుకుంటామని, ఈ మహాసభల్లో గత మూడేళ్లలో నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు చేయబోయే పోరాటాలను రూపొందిస్తామన్నారు. అందులో భాగంగానే 29న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, బహిరంగ సభకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ. గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, వి.వెంకటేశ్వర్లు హాజరవుతున్నారని, ప్రజలు పాల్గొని ప్రజా ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం రూ.10వేల కోట్లు కేటాయించాలని, 400 గ్రామాలు కలిసి వచ్చేలా.. మహా పాదయాత్రను నిర్వహించామన్నారు. ఇటినా భూములపైన, ప్రాజెక్టుల నిర్మాణం కోసం, నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని పోరాటాలు నిర్వహించామన్నారు. జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు, అంటరానితనం నిర్మూలనపై సిపిఎం పోరాటం నిర్వహించిందన్నారు. వివక్ష నిర్మూలన కోసం అనుగొండ, సంతెకూడ్లురు గ్రామాలలో జరిగిన ప్రతిఘటన ఉద్యమాలలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రత్యక్షంగా పాల్గొన్నారన్నారు. వలసలను నివారించడంలో పాలకులకు ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కర్నూలు ఒకప్పుడు రాష్ట్ర రాజధానిగా ఉన్నా ప్రస్తుత రాజధాని అమరావతికి వెళ్లడానికి రైలు సౌకర్యం లేదని,ఇంటర్సిటీని నడపాలన్నారు. మంత్రాలయం నుండి శ్రీశైలం దాకా, ఓర్వకల్ పారిశ్రామిక హబ్‌ను కలుపుతూ రైల్వే లైన్లను వెంటనే వేయాలన్నారు. వేదవతి, గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్‌డిఎస్ కుడికాలువ నిర్మాణం, మేళగనూరు వరద కాలువ నిర్మాణం చేపట్టాలని భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో రహదారుల నిర్మాణం అధ్వానంగా ఉందని, ప్రభుత్వం ప్రకటించిన పనులు జరగడం లేదన్నారు. ప్రజలకు తాగునీటి సమస్య కూడా ప్రధానంగా ఉందని, పెరుగుతున్న జనాభా కనుగునంగా ఆయా ప్రాంతాల్లో అదనపు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నిర్మించేలా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని పశ్చిమ ప్రాంతం మొత్తం కరువుతో విలయతాండవమాడుతోందన్నారు. కోడుమూరు నుండి మొదలుకొని పత్తికొండ, ఆలూరు, ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాలలోని మెజారిటీ గ్రామాల ప్రజలు బతకడం కోసం బయటి ప్రాంతాలకు వలస వెళుతున్న పరిస్థితి ఉందన్నారు. 2019లో టిడిపి ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం కోసం రాళ్లు పాతారు తప్ప నిధులు విడుదల చేయలేదన్నారు. ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో ప్రాజెక్టుల ఊసే ఎత్తలేదన్నారు. తిరిగి నేడు టిడిపి అధికారంలోకి వచ్చినా రైతులు తాము బతికి ప్రజలను బతికించే ప్రాజెక్టులపై మాత్రం ఎలాంటి శ్రద్ధ చూపడం లేదన్నారు. హంద్రీనీవా వెడల్పు కోసం హడావిడి తప్ప నిధులు కేటాయించడం లేదన్నారు. 80 వేల క్యూసెక్కుల నీళ్లు రావాలంటే నిధులు కేటాయించే విధంగా సిపిఎం జిల్లా మహాసభలో తీర్మానాలు చేసి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.




గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న నాయకులు డి.గౌస్‌దేశాయ్, జి.రామకృష్ణ, ఎండి ఆనంద్‌బాబు, ఎం.రాజశేఖర్, టి.రాముడు

శ్రీశైలం ప్రాజెక్టు డిప్యూటీ స్పెషల్ కలెక్టర్‌కు

డిబిసిడబ్ల్యుఒగా అదనపు బాధ్యతలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

శ్రీశైలం ప్రాజెక్టు డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ బికె. వెంకటేశ్వర్లుకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. గురువారం ఆయన సంక్షేమ భవన్‌లో బిసి సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ స్థానంలో ఇదివరకు పనిచేసిన వెంకట లచ్చుమ్మ బదిలీపై వెళ్లడంతో ఆయనకు ప్రభుత్వం అదనపు బాధ్యతలను అప్పగించింది. ఆయనకు కార్యాలయ సూపరింటెండెంట్ కె.శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రసూల్, ఎబిసిడబ్ల్యూఒలు ఆంజనేయులు, శ్రీనివాసులు కార్యాలయ సిబ్బంది తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.



స్వాగతం పలుకుతున్న సిబ్బంది

నేడు 24 గ్రామాల్లో

రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో శుక్రవారం 24 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిఆర్ఒ వెంకటనారాయణమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలంలోని వేముగోడు, నందవరం మండలంలోని గురుజాల, ఎమ్మిగనూరు మండలంలోని మల్కాపురం, కోసగి మండలం ఆర్లబండ, కౌతాళం మండలంలోని బాపురం, మంత్రాలయం మండలంలోని కలుదేవకుంట, పెద్ద కడుబూరు మండలం మేకడోనా, ఆదోని మండలం సాంబగల్లు, నెట్టేకల్లు, హోళగుంద మండలం నగరకన్వి , కోసగి మండలం పుట్టకుంట, కౌతాళం మండలం కాత్రికి, కర్నూలు రెవెన్యూ డివిజన్‌లోని కర్నూలు అర్బన్ లోని రోజా వీధి, ఓర్వకల్లు మండలంలోని శకునాల, కల్లూరు మండలంలోని బొల్లవరం, వెల్దుర్తి మండలం చేరుకులపాడు, కర్నూలు రూరల్ లోని నిడ్జూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్‌లోని పత్తికొండ మండలం పెద్దహుల్తి, తుగ్గలి మండలం రాతన,కృష్ణగిరి మండలం పోతుగల్, మదికెర మండలం బురుజుల ,ఆలూరు మండలం ముసనహళ్లి, చిప్పగిరి మండలం నన్‌చర్ల ,ఆస్పరి మండలం బినిగేరి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు.

ఘనంగా సిపిఐ శత వసంత వేడుకలు

- జిల్లాలో పలుచోట్ల జెండావిష్కరణలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లా వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత వేడుకలు నిర్వహించారు. గురువారం ఆయా మండలాలో అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. కేక్‌కట్‌చేశారు. సిపిఐ జిల్లా కార్యాలయం దగ్గర సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఐ పతాక విష్కరణకు ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అరుణ పతాకాని ఆవిష్కరించారు. కార్యాలయం ముందున్న సిపిఐ కట్టపైన జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునేప్ప ఆవిష్కరించారు. మహిళా సమాఖ్య నాయకులు లలితమ్మ ,శ్రావణి, భారతి లు కేక్ కట్ చేశారు. గిడ్డయ్య మాట్లాడుతూ రష్యాలోని అక్టోబర్ విప్లవస్ఫూర్తితో 1925 డిసెంబర్ 26నన సిపిఐ ఆవిర్భవించి పుత్తిలలోనే పిడికిలి బిగించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తీర్మానం చేసిన మొట్టమొదటి పార్టీ అని అన్నారు. వందేళ్లలో సిపిఐ నిర్వహించిన పాత్రను వివరించారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు జి. చంద్రశేఖర్, సి. మహేష్, డి శ్రీనివాసరావు, ఎఐటియుసి నగర అధ్యక్షులు వెంకటేష్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు కుమారు , అన్వర్, అమినాబి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి భీసన్న , ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న తదితరులు పాల్గొన్నారు. కర్నూల్ నగరంలోని ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్ శాఖలో సిపిఐ జెండాను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ఆవిష్కరించారు.

పత్తికొండ: పత్తికొండలో ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ నుండి100 ద్విచక్ర వాహనాలతో భారీ స్కూటర్ ర్యాలీని నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య వికె ఆదినారాయణ రెడ్డి నగర్, దిద్ది చేను కొట్టాల కాలనీ, చదువుల రామయ్య భవనం ఎదుట పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు మద్దికెర మండలం బసినేపల్లి, పెరవలి గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.

కోడుమూరు రూరల్ : కోడుమూరు సిపిఐ ఆధ్వర్యంలో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి సర్కిల్ నుండి, పార్టీ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. పార్టీ కార్యాలయం దగ్గర ఎపి రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆవుల శేఖర్ సిపిఐ జెండాను ఆవిష్కరించారు.



కర్నూలు నగరంలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



పత్తికొండలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు




సిఐటియు నిరసను ఉద్దేశించి మాట్లాడుతున్న రాజగోపాల్

విద్యుత్ ప్రయివేటీకరణ ఆపాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

దేశ ప్రజలను దోచుకునే విద్యుత్ ప్రవేటీకరణ ఆపాలని, చండీఘర్ లో 100శాతం విద్యుత్ ప్రైవేటీకరణను ఆపాలని కోరుతూ ఆ రాష్ట్ర కార్మికుల పోరాటానికి మద్దతుగా సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన పూలబజార్ సెంటర్లో గురువారం నిరసన తెలిపారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి మారెళ్ళ విజయ రామాంజనేయులు, సిఐటియు నగర ఉపాధ్యక్షులు రాజగోపాల్, రామకృష్ణ లుమాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నమ్మి ఓట్లు వేసిన ప్రజలను అభివద్ధి చేయకుండా కార్పొరేట్ పెట్టుబడిదారులకు లబ్ధి చేకూర్చే ప్రైవేటీకరణ విధానాలను అమలు చేస్తున్నారన్నారను. ప్రజలు ప్రశ్నించకుండా దేశం,ధర్మం,మతం,కులం, దేవుడు పేర్లను జపిస్తూ మాయలో పడేశారని తెలిపారు, వారు నమ్మిన మను సిద్ధాంతాన్ని దొడ్డి దారిన అమలు చేస్తూ, ప్రజలకు నీతులు వల్లే వేస్తున్నారని గుర్తు చేశారు. విద్యుత్ ప్రయివేటీకరణ ఆపకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు నగర కార్యదర్శులు మైమూద్,రవి,ఖాజాపాషా,సిఐటియు నగర నాయకులు కుమార్,బడేబాషా,సలీం మరియు సిఐటియు కార్మికులు పాల్గొన్నారు.



పత్తికొండలో యుటిఎఫ్ జెండాను ఎగురవేస్తున్న రాష్ట్ర సహాధ్యక్షుడు సురేష్‌కుమార్

యుటిఎఫ్ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పత్తికొండ

జనవరి 5,6,7 తేదీలలో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవ వారోత్సవాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు సురేష్ కుమార్ కోరారు. గురువారం పత్తికొండ పట్టణానికి యుటిఎఫ్ ప్రచారరథ యాత్ర చేరుకుంది. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.భాస్కర్ అధ్యక్షతన యుటిఎఫ్ జండాను సురేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సభ్యులు ప్రసాద్ బాబు, ఆదిశేకరు రెడ్డి, రాజమౌళి, నాగభూషణం, సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి కమిటీ సభ్యుడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు..

ఇసుక రీచ్‌లు ప్రారంభం

గుడి కంబాలి, నదిచాగి ఇసుక రీచులు
అందుబాటులోకి 4 లక్షల టన్నుల ఇసుక
ఇసుక ధర తగ్గనుందా...
మనుషులు తోడే రీచుల వద్ద టన్ను ధర రూ.119
స్వల్ప యంత్రాలతో తోడే రీచ్ ల వద్ద రూ.39
అదనపు రీచ్‌లకు మైనింగ్ అధికారులు కసరత్తు
ఉచితంగా పంపిణీకి ప్రజాసంఘాలు డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జిల్లాలో నూతనంగా ఇసుకరీచులను అందుబాటులోకి తెచ్చేందుకు జిల్లా మైనింగ్ శాఖ కసరత్తు చేసింది. ఈ మేరకు గురువారం నూతనంగా రెండు రీచ్‌లను జిల్లాలో కౌతాళం మండలంలోని నది చాకి, గుడికంబాలిలో ప్రారంభించింది. అంతేకాకుండా ఇసుక ధరను కూడా తగ్గించి ఇచ్చేందుకు కృషి చేసింది. దీంతో ఇసుక ఇబ్బందులు కొంతమేరకు తొలగి ప్రజలకు ఉపశమనం కలగనుంది. ఇదివరకు జిల్లా మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో సి.బెలగల్ మండలంలోని పల్లెదొడ్డి, ముడుమాల, ఈర్లదిన్నె, సింగవరం ,కొత్తకోట గ్రామాల్లో రైతులను ఏర్పాటు చేసి ఇసుకను అందించింది. ఇక్కడ ఇసుక నిల్వలు ఖాళీ కావడంతో ప్రజల ఇసుక అవసరాలను తీర్చేందుకు కొత్త రీచ్‌ల అన్వేషణకు జిల్లా ఇరిగేషన్ శాఖ సహకారంతో మైనింగ్ శాఖ అధికారులు ఉపక్రమించారు. అందులో భాగంగా కౌతాళం మండలంలోని మరాలిలో2, నదిచాగి, గుడి కంబాలిలో ఒక్కొక్కటి చొప్పున రీచులను గుర్తించారు. ఈ మేరకు వాటికి కాలుష్య నియంత్రణ మండలి ద్వారా అనుమతులు లభించడంతో రీచ్ లను ప్రారంభించారు. అందులో భాగంగా గురువారం గుడికంబాలి, నదిచాగిలో రీచ్లను లాంఛనంగా ప్రారంభించారు. ప్రస్తుతం జిల్లాలోని ఈ రేచుల నుంచి కర్నూలు నంద్యాల అనంతపురం జిల్లాల అవసరాలకు కూడా ఇసుక అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రస్తుతం జిల్లాలో రోజుకు రెండువేల టన్నులు డిమాండ్ ఉండగా మూడు జిల్లాలకు కలిపి ఏడు వేల టన్నులు డిమాండ్ ఉంటుంది. ప్రస్తుతం గుడికంబాలిలో 1.50 లక్షల టన్నులు, నదిచాగిలో 1.13 లక్షల టన్నులు, మరలి-1లో 73 వేల టన్నులు, మరళి-2 లో 45000 టన్నులు మొత్తం నాలుగు లక్షలు టన్నులు పైగా ఇసుక లభ్యత అందుబాటులో ఉన్నట్లు మైనింగ్ అధికారులు గుర్తించారు. మరిన్ని రీచ్‌ల గుర్తింపు కోసం మైనింగ్ అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇవి కూడా అందుబాటులోకి వస్తే జిల్లాలో ప్రజలకు ఇసుక మరింత చేరువ కానుంది.

ఇసుక కోసం 172 గ్రామాలు గుర్తింపు

ఇసుక రీచ్‌లో మాత్రమే ఇసుక సరఫరా చేయడం కాకుండా అదనంగా జిల్లాలో ఆయా గ్రామాలకు అవసరాలను తీర్చేందుకు వీలుగా మైనింగ్ శాఖ అధికారులు జిల్లాలోని నదీ పరివాహక ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న 172 గ్రామాలను గుర్తించారు. ఇందులో స్థానిక ప్రజలు మాత్రమే గ్రామ అవసరాలు వ్యక్తిగత అవసరాలను తీర్చుకునేందుకు ఇక్కడ ఇసుకను వినియోగించు కోవడానికి అధికారులు అనుమతించారు. అది కూడా ఎడ్లబండ్లకు, ట్రాక్టర్లకు మాత్రమే అనుమతి ఉంది.

ఇసుక ధర తగ్గుముఖం

జిల్లాలో ఇదివరకు తన్ను ఇసుక ధర రూ. 202 ఉండగా ధరను ఇసుకను తోడే విధానాన్ని ఆధారంగా టన్ను ఇసుక రూ.119 నుంచి రూ.39 కి ధర తగ్గించారు. ప్రస్తుతం మరాలిలో మానవ శ్రమ ఆధారంగా తోడే ఇసుక ధరను రూ.119 కాగా యంత్రాలతో తోడే ఇసుక ధర రూ. 39 గా నిర్ణయించి ప్రజలకు సరఫరా చేస్తున్నారు. దీనివల్ల ప్రజలకు ఇసుక ధరాగాతం నుంచి కొంతమేరకు ఉపశమనం లభించనుంది. కాగా సంపూర్ణంగా ఇసుకను ఉచితంగా అందజేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



గుడి కంబాలి రీచ్‌లో ఇసుకను తవ్వుతున్న దృశ్యం

ప్రజలకు ఇసుకను మరింత చేరువ చేస్తాం



ప్రజలకు ఇసుకను మరింత చెరువ చేసేందుకు మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టాం. అందులో భాగంగా ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలను చేపట్టింది. ఇసుక ధరలను భారీ ఎత్తున తగ్గించింది. ఇసుక రీచుల కోసం 172 గ్రామాలను స్థానిక అవసరాల తీర్చే దిశగా చర్యలు చేపట్టాం. భవిష్యత్తు అవసరాలను గుర్తించుకొని స్థానిక ప్రజలు అవసరాలకు మించి ఇసుకను తరలించకపోవడం మంచిది. ఆర్డబ్ల్యూఎస్ స్కీములు బ్రిడ్జిల సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టరాదు. గ్రామాల్లో లభించే ఇసుక కన్నా ఇసుక రీచ్ ల వద్ద లభించే ఇసుక నాణ్యమైనదిగా ఉంటుంది. సాధ్యమైనంత మేరకు గ్రామ ప్రజలు ఇసుక రీచ్ ల వద్దే ఇసుకను తీసుకోవాలి. భావితరాల అవసరాలకు ఇది ఉపయోగకరం.

- రవి చందర్, ఉపసంచాలకులు, జిల్లా మైనింగ్ శాఖ

మైపర్‌లో థెరీసమ్మ వర్ధంతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందుగల మైపర్ ఫార్మసీ కళాశాలలో ఎస్ఆర్‌సి, బిఇడి ,థెరీసా డిగ్రీ కళాశాల, మై పర్ ఫార్మసీ కళాశాల వ్యవస్థాపకురాలు చెరుకూరి థెరీసమ్మ రెండవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఆమె సేవలను కొనియాడారు. మైపర్ ఫార్మసీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని థెరీసమ్మ విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు, ప్రతి ఒక్కరూ చదువు వల్లే ఉన్నత స్థానానికి చేరుకుంటారని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ స్టెల్లా సతీష్ , కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కాసర్ల సురేష్ ,రఘువీర్, ఎస్ఆర్‌సి, బిఇడి ప్రిన్సిపల్ డాక్టర్ ప్రకాష్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని నివాళులు అర్పించారు.



థెరీసమ్మ వర్ధంతి సభలో ఆదిమూలపు సతీష్, డాక్టర్ స్టెల్లా సతీష్ , విద్యాసంస్థల ప్రిన్సిపల్, డీన్, అధ్యాపకులు, సిబ్బంది



ఆవాజ్ డైరీని, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం , ఆవాజ్ నాయకులు

ఆవాజ్ డైరీ , క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఆవాజ్ నగరనాయకుడు అబ్దుల్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో 2025 డైరీ , క్యాలెండర్ ను సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పి. నిర్మల, నగర కార్యదర్శి ఎం రాజశేఖర్, ఆవాజ్ అధ్యక్ష, కార్యదర్శులు పి .ఇక్బాల్ హుస్సేన్, ఎస్ఎండి. షరీఫ్ తోపాటు జయమ్మ , విజయరామాంజనేయలు , తదితరులు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ అడ్వాన్సుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు నగర ప్రజానీకానికి తెలియజేశారు. 2025 సంవత్సరం ప్రజలకు ఆయురారోగ్యాలతో పాటు ధనము ధాన్యాలతో ప్రజలు వర్ధిల్లేటట్లు పాలకవర్గాలు తమ యొక్క విధానాలను అమలు చేయాలని ప్రజల సంక్షేమం కోసం ప్రజల అభివద్ధి కోసం ప్రజలకు ఉపాధి కల్పించడం కోసం నూతన పరిశ్రమలను తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ దిశగా ప్రభుత్వం పని చేయాలని ఆశిస్తూ నూతన సంవత్సర శు భాకాంక్షలుతెలిపారు.



ఎమ్మిగనూరు బహిరంగసభకు తరలిరావాలి

ప్రజాశక్తి - పత్తికొండ

కర్నూల్ జిల్లా సిపిఎం 23వ మహా సభలను జయప్రదం చేయాలని పత్తికొండ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. పత్తికొండ పట్టణంలో ఈశ్వర్‌రెడ్డి భవన్‌లో సిపిఎం నాయకులు జిల్లా మహాసభల పోస్టర్లను గురువారం విడుదల చేశారు. మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 29, 30న ఎమ్మిగనూరు పట్టణంలో జరిగే జిల్లా మాహా సభలను జయప్రదం చేయాలన్నారు.


సి బెళగల్ : ఎమ్మిగనూరు లో ఈ నెల 29,30 తేదీలలో జరిగే జిల్లా మహా సభలలో వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలనీ సిపిఎం ప్రాంతీయ నాయకులు జె మోహన్ కోరారు. సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు చిన్న అక్బర్ అధ్యక్షతన గోడ పత్రికలను విడుదల చేసి మోహన్ మాట్లాడారు.

తుగ్గలి: తుగ్గలి లోని సిపిఎం 23వ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ తుగ్గలి మండలం కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ ఎమ్మిగనూరు జరుగు మహాసభ ఉదయం 11 గంటలకు పాత ఎంఆర్ఒ కార్యాలయం ఆవరణంలో నిర్వహించే బహిరంగసభకు తరలిరావాలని కోరారు.

'కూటమి'తో ప్రజలకు అన్యాయం

- ఎమ్మెల్యే విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి


వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి

కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను దూరం చేస్తూ అన్యాయం చేస్తోందని ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి విమర్శించారు. గురువారం చిప్పగిరిలో వైసిపి మాజీ కోకన్వీనర్ లోకనాథ్ సోదరుడు రాము వివాహ వేడుకలో ఎమ్మెల్యే విరుపాక్షి, వైసిపి కన్వీనర్ జూటూరు మారయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకూ సంక్షేమ పథకాలు, డిబిటి ద్వారా ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో పింఛన్లు తప్ప ఏ సంక్షేమ పథకాలూ అందడం లేదని, రైతులకు ఇప్పటివరకు ఏ రూపంలో కూడా న్యాయం చేయలేకపోతున్నారని విమర్శించారు. ప్రజల నడ్డి విరుస్తూ విద్యుత్ చార్జీలు కూడా పెంచుతున్నారన్నారు. ప్రజలకు అండగా ఉండి విద్యుత్ చార్జీలను తగ్గించే వరకు పోరాటం చేస్తామన్నారు. కోకన్వీనర్ సత్తిరెడ్డి, మాజీ కన్వీనర్ ఓబులేసు, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, సర్పంచి ప్రేమ్ కుమార్, నాగప్ప, ధర్మేంద్ర, నాగేంద్ర, లాలూ స్వామి, ములగవెల్లి రామాంజనేయులు, నాగరాజు, రాజు, జ్ఞాన్ పాల్గొన్నారు.

గణేకల్లులో బంగారమ్మ అవ్వ దేవర

ప్రజాశక్తి - ఆదోని


అభిమానులతో ఉమాపతి నాయుడు

మండలంలోని గణేకల్లు గ్రామంలో జరిగిన బంగారమ్మ అవ్వ దేవర ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు గ్రామానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ సమీపంలో నాయకులకు గ్రామ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఉమాపతి నాయుడుకు పూలమాలతో ఆ గ్రామ నాయకులు సన్మానం చేశారు. కురువ ఫెడరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప, రంగస్వామి నాయుడు, బసాపురం రామస్వామి, ఆరెకల్ రామకృష్ణ, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప, బుద్ధారెడ్డి, గోనబాయి గోపాల్, ఆదోని మండల పార్టీ అధ్యక్షులు బసవ, నాగరాజు పాల్గొన్నారు.

గుడిసె ఆది కృష్ణమ్మ పూజలు : బంగారమ్మ దేవర ఉత్సవం సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ గ్రామానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమెకు నాయకులు స్వాగతం పలికి పూలమాల, శాలువాతో సన్మానం చేశారు.


పూలమాలతో కృష్ణమ్మను సన్మానిస్తున్న అభిమానులు

ఆధార్ క్యాంప్ స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి - కౌతాళం


క్యాంపు నిర్వహిస్తున్నట్లు సిబ్బంది

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కౌతాళం మండలంలోని హాల్వి గ్రామ సచివాలయ ఆవరణంలో ఆధార్ క్యాంప్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గురువారం గ్రామంలోని ముఖ్యంగా ఆరేళ్లలోపు పిల్లల ఆధార్‌ను అప్‌డేట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సుబ్బరాజు మాట్లాడారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విస్తరణ అధికారి యోగేశ్వర్ రెడ్డి, మాధవ శంకర్, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

ఉరుకుందలో సుదర్శన హోమం

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో గురువారం సుదర్శన హోమం నిర్వహించారు. ప్రతినెలా స్వాతి నక్షత్రం రోజున భక్తుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పర్యవేక్షకులు మల్లికార్జున, ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి, అర్చకులు నాగరాజ్ స్వామి తెలిపారు.


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

- యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

యుటిఎఫ్ ఏర్పడి 50 ఏళ్లయిన సందర్భంగా జనవరి 5, 6, 7, 8న కాకినాడలో స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహిస్తున్నట్లు, జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ కోరారు. గురువారం ఈ మహాసభల విజయవంతం కోరుతూ జిల్లాలో ప్రచార జాత నిర్వహించారు. ఈ జాత ఎమ్మిగనూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా అన్నమయ్య సర్కిల్ నుంచి సోమప్ప సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సోమప్ప సర్కిల్‌లో యుటిఎఫ్ జెండాను సురేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జనవరి 5, 6, 7, 8న జరిగే రాష్ట్ర మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ప్రభుత్వ విధానాలపై చర్చలు జరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోరుతూ సమీక్షలు, తీర్మానాలు చేస్తామని చెప్పారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ నాయకులు నాగమణి, దావీదు, హేమంత్ కుమార్, యెహోషువా, గుమ్మల బాబు, కౌలన్న, శ్రీనివాసులు, సురేష్, ఎల్లప్ప, జయరాజు, రాజు, వై.రామాంజనేయులు, సుధాకర్, చంద్రపాల్, నీలి నాగరాజు, శివకుమార్, గురుస్వామి, ప్రశాంత్, భూపాల్, మల్లారి నాగరాజు, శాంతిరాజు, శంకర్ నాయక్, నాగేశ్వరరావు, శంకరయ్య, భీమేష్, భాగ్యరాజు, రాజు పాల్గొన్నారు. **ఆలూరుకు** జీపుజాతా చేరుకుంది. ఆలూరుకు వచ్చిన రాష్ట్ర, జిల్లా నాయకులకు యుటిఎఫ్ నాయకులు స్వాగతం పలికి బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి మాట్లాడారు. సిపిఎస్‌ను రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని కోరారు. అనంతరం ఎంఆర్‌సి ఆవరణలో యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. జిల్లా సహాధ్యక్షులు హేమంత్ కుమార్, ఆర్థిక కార్యదర్శి యెహోషువా, జిల్లా మాజీ కార్యదర్శి జయరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాసీం, జిల్లా కార్యదర్శులు సురేష్ బాబు, వెంకటేష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు బసవరాజు, రూపాలత పాల్గొన్నారు.


ఎమ్మిగనూరులో జెండాను ఆవిష్కరిస్తున్న సురేష్ కుమార్


ఆలూరులో మాట్లాడుతున్న సురేష్ కుమార్


భూమిపూజ చేస్తున్న నాయకులు

రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని పుట్టపాశం గ్రామంలో రూ.20 లక్షలతో అభివృద్ధి పనులకు టిడిపి నాయకులు గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడారు. గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు పల్లె పండగలో భాగంగా గ్రామంలో రూ.20 లక్షలతో సిసి రోడ్డు, డ్రెయినేజీ పనులను ప్రారంభించామని తెలిపారు. టిడిపి నాయకులు నజీర్ సాహెబ్, బేతాళ బడేసా, తిమ్మారెడ్డి, టిబిపి వైస్ ఛైర్మన్ అచ్చుగట్ల హుస్సేన్, రమేష్ నాయుడు, వెంకటేష్ ఆచారి, తిరుపతయ్య, షేక్షావలీ, రాజేష్, ఎర్రబాడు శ్రీను పాల్గొన్నారు.

వెట్టిచాకిరి ఇంకెన్నాళ్లు..?

- మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి - ఆదోని

ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులతో చాలీచాలని వేతనాలతో ఎన్నాళ్లు వెట్టిచాకిరి చేయించుకుంటారో అధికారులే చెప్పాలని మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్ కార్మికులకు నెలకు రూ.28 వేలకు జీతం పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఈరన్న, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్, మున్సిపాలిటీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పీరా, సోమన్న, అహ్మద్ మాట్లాడారు. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు నెలకు రూ.28 వేల జీతంతో పాటు గత 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాల జిఒలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచి, చనిపోయిన లేదా అనారోగ్యం పాలైన వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. పార్కుల్లో పని చేసే కార్మికులకు జిఒ 36 ప్రకారం జీతాలు చెల్లించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ఎంఆర్ కార్మికులు, వీధిలైట్ల కార్మికులు, కంప్యూటర్ ఆపరేటర్ కార్మికులు తదితర కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేసే వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు కరెప్ప, కైలాస్,ముని, శివ, కృష్ణమూర్తి ఉన్నారు.


మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నేడు జాబ్‌మేళా

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆదోనిలోని నాక్ శిక్షణ కేంద్రంలో శుక్రవారం నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారి ఆనంద్ రాజ్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడారు. ఈ జాబ్‌మేళాలో బహుళజాతీయ కంపెనీలు టాటా క్యాపిటల్, సంగీత మొబైల్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని పది, ఇంటర్మీడియట్, డిగ్రీ , డిప్లొమా, బిటెక్, ఎంబిఎ పూర్తి చేసివారు అర్హులన్నారు. ఈ జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు 18 నుంచి 35 ఏళ్లలోపు వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. దీనికి ఫ్రెషర్స్‌తో పాటు అనుభవం కలిగిన వారు కూడా అర్హులని చెప్పారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు జీతం ఉంటుందన్నారు. ఇతర అలవెన్స్‌లు ఉంటాయని తెలిపారు. ఈ-సాఫ్ట్‌వేర్ కంపెనీలో లోన్ ఆఫీసర్, మేనేజర్, బ్రాంచి మేనేజర్, క్యాషియర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేసేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం నేరుగా బయో డేటా, సర్టిఫికెట్స్‌తో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 9177413642 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

ఆస్పరిలో రెండు రోజులు ఆధార్ క్యాంప్

- ఎంపిడిఒ గీతావాణి

ప్రజాశక్తి - ఆస్పరి



ఆస్పరిలో రెండురోజుల పాటు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ గీతావాణి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడారు. ఆస్పరి సచివాలయం-1లో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు ఆధార్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేరు మార్పుచేర్పులు, ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్, చిరునామా మార్చడం వంటి సేవలు అందించనున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రిస్మస్ సందర్భంగా కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - నందవరం

క్రిస్మస్ పండగ నేపథ్యంలో మండలంలోని మాచాపురం గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి యువ నాయకులు ఎస్.వలీ హాజరయ్యారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.2 వేలు, రెండో బహుమతి రూ.1000 గురువారం అందజేశారు. పి.రంజాన్, టిడిపి ఎస్సీ కాలనీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూములపై సబ్ కలెక్టర్ ఆరా

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని గల 786 ఎకరాల ఫ్రీ హోల్డ్ భూములపై ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆరా తీశారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2023లో గత ప్రభుత్వంలో ఇచ్చిన ఆదేశాలతో ఫ్రీ హోల్డ్ భూముల వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశామన్నారు. జగనన్న కాలనీలో ఆక్రమణకు గురైన స్థలాల గురించి కూడా తహశీల్దార్ రవితో కూడా ప్రస్తావించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించామని పేర్కొన్నారు.


జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్

ప్రజాశక్తి- దేవనకొండ

ఈనెల 29, 30న ఎమ్మిగనూరులో జరిగే సిపిఎం 23వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్ కోరారు. గురువారం మండలంలోని కోటకొండ గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగునీరు, పెండింగ్ ప్రాజెక్టులు, ప్రజల మౌలిక సదుపాయాలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, నాణ్యమైన విద్య, అందరికీ సమాన హక్కులు, వివక్షపై పోరాటాలు చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా జిల్లా ప్రజల సమస్యలపై ఆందోళన రూపకల్పనపై మహాసభలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు హాజరవుతున్నారని చెప్పారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్, కోటకొండ నాయకులు అస్లాం బాషా, సుభాన్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు. **హోళగుందలో** కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి హనుమంతు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులు హరించేందుకు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలు సమస్యలతో సతమతమవుతుంటే సమస్యలను దారి మళ్లించేందుకు మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నారని విమర్శించారు. ఈ మహాసభలను కార్మికులు, కర్షకులు, రైతులు ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు. సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు వెంకటేష్, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, రైతు సంఘం అధ్యక్షులు రవి కుమార్, పంపాపతి, హమాలీలు నాగరాజు, ఉలిగయ్య, సలీమ్ పాల్గొన్నారు.


దేవనకొండలో గోడపత్రికలు విడుదల చేస్తున్న నాయకులు


హోళగుందలో...


ప్రశంసా పత్రం అందుకుంటున్న మణికుమార్

58 సార్లు రక్తదానం

- ప్రశంసా పత్రం అందించిన ఆర్ఆర్ హాస్పిటల్

ప్రజాశక్తి - నందవరం

అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదన్న పదానికి నిదర్శనం నందవరం మండలం హాలహర్వి గ్రామానికి చెందిన 'హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ సొసైటీ' అధ్యక్షులు మణికుమార్. ఆపదలో ఉన్న వ్యక్తులను ఆదుకునే గొప్ప మనసున్న వ్యక్తి మణికుమార్. ఆయన ఎంతోమందికి సొంత డబ్బుతో కంటి ఆపరేషన్లు చేయించారు. ఆపదలో ఉన్న గర్భిణులకు, వివిధ రోగాలతో బాధపడుతున్న వ్యక్తులకు 58 మందికి ఆయన రక్తదానం చేశారు. కర్నూలు ఆర్ఆర్ హాస్పిటల్‌లో మంత్రాలయం నియోజకవర్గం కంపాడు గ్రామానికి చెందిన హనుమంతు అనే వ్యక్తికి గుండె ఆపరేషన్‌కు అత్యవసరంగా రక్తం కావాలని వైద్యులు సూచించారు. హనుమంతు బంధువులు విషయాన్ని మణికుమార్‌కు చేర్చగా హుటాహుటిన కర్నూలుకు చేరుకొని రక్తదానం చేశారు. ఆర్ఆర్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ వారు గురువారం ఆయనను అభినందించి ప్రశంసాపత్రం అందించారు. బాధితుని కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నందవరం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన నందవరం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు... నందవరం గ్రామంలో ఒక వ్యక్తి నడుచుకుంటూ వస్తుండగా ఆటో అతివేగంతో వచ్చి ఆ వ్యక్తిపై దూసుకెళ్లింది. ఆటోను అడ్డగించి వెంబడించినా ఆపకుండా నాగలదిన్నె వైపు వెళ్లిపోయాడని గ్రామస్తులు తెలిపారు. చనిపోయిన వ్యక్తి కిందిగేరి బోయ రామన్నగా గుర్తించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి ఆటో డ్రైవర్ కోసం దర్యాప్తు చేపడతామని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి

ప్రజాశక్తి- దేవనకొండ

ప్రజల పక్షాన నిలబడి.. సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు తెలిపారు. గురువారం సిపిఐ శత వసంత వేడుకలను దేవనకొండలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సిపిఐ జెండాలతో ర్యాలీ నిర్వహించి, సిపిఐ కార్యాలయానికి చేరుకొని అక్కడ సిపిఐ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు కె.మద్దిలేటి శెట్టి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం సిపిఐ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసినట్లు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ చరిత్ర, త్యాగాలను నేటి తరం తెలుసుకోవాలని చెప్పారు. సిపిఐ మండల నాయకులు బజారి, నరసింహులు, ప్రసాద్, నాగేశ్వరరావు, కొండన్న, రైతుసంఘం మండల గౌరవాధ్యక్షులు కండప్ప, రైతుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, వెంకటేశ్వర్లు, వ్యకాస మండల అధ్యక్ష, కార్యదర్శులు హరిచంద్ర, కృష్ణ, ఎఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, రామాంజనేయులు, ఎఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు మధు, భాస్కర్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు విజయలక్ష్మి, శ్రీదేవి, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బడే సాహెబ్, రామ్ లక్ష్మణ్, హమాలీ యూనియన్ నాయకులు నాగరాజు, మునిస్వామి పాల్గొన్నారు. **నందవరంలో** సిపిఐ శత వసంత వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, మండల కార్యదర్శి గిడ్డయ్య, రైతుసంఘం తాలూకా కార్యదర్శి శాంతన్న, ముని, విజయ్, తిమ్మప్ప, నరసప్ప, రాముడు, నాగన్న పాల్గొని సిపిఐ జెండాను ఆవిష్కరించారు.


దేవనకొండలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

స్పందించిన అధికారులు...

ప్రజాశక్తి - హోళగుంద

'పేరుకే ఆర్ఎంపి'.. ఎంబిబిఎస్ ఎమ్‌డి స్థాయిలో వైద్యం' అని ప్రజాశక్తిలో గురువారం ప్రచురితమైన వార్తకు జిల్లా అధికారులు స్పందించారు. ఆర్ఎంపి శివకుమార్‌ను విచారించేందుకు గజ్జహళ్లి మెడికల్ ఆఫీసర్ డి.రాధాను ఆదేశించారు. గురువారం మండలంలోని హెబ్బటం గ్రామంలో అనధికారికంగా క్లినిక్ నిర్వహిస్తున్న నకిలీ ఆర్ఎంపి శివకుమార్‌కు సంబంధించిన సర్టిఫికెట్లను పరిశీలించారు. ప్రభుత్వం అనుమతి పత్రాలు లేకుండా వైద్యం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఇష్టారాజ్యాంగ క్లినిక్ నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడం చట్ట రీత్యా నేరమన్నారు. ఇలాగే క్లినిక్ నిర్వహిస్తూ రోగుల ప్రాణాలతో ఆటాడుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. 'భవిష్యత్తులో ఎక్కడా క్లినిక్ పెట్టుకోను. ఎవరికీ వైద్యం చేయను' అని శివకుమార్‌తో డిక్లరేషన్ రాయించుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ డి.రాధా తెలిపారు. యాంటీబయోటిక్స్ మందులు క్లినిక్‌లో ఉంచకుండా సదరు ఆర్ఎంపి ముందు జాగ్రత్త పడినట్లు గుర్తించామన్నారు. మండలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా అనధికారికంగా ఆర్ఎంపి పేరుతో వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపిహెచ్ఇఒ ఈరన్న పాల్గొన్నారు.


ఆర్ఎంపిని విచారిస్తున్న అధికారులు

మంత్రాలయంలో భక్తుల కోలాహలం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో భక్తుల కోలాహలం నెలకొంది. గురువారం స్వామి వారి దర్శనార్థమై దేశ నలుమూలల నుంచి వచ్చిన భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకొనేందుకు బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించారు. మంగళ హారతులు ఇచ్చిన అనంతరం బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీమఠం ప్రాకారంలో పల్లకోత్సవం నిర్వహించారు.

ట్రాఫిక్ సమస్యతో పోలీసుల అవస్థలు

మంత్రాలయంలో ట్రాఫిక్ సమస్యతో పోలీసులు అవస్థలు పడుతున్నారు. రాఘవేంద్రస్వామి దర్శనార్థమై భక్తులు అధిక సంఖ్యలో వాహనాల ద్వారా మంత్రాలయం చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన రహదారుల్లో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ నియంత్రణ పోలీసులకు తలనొప్పిగా మారింది. పార్కింగ్ స్థలాలు అన్నీ పూర్తిగా నిండిపోవడం వల్ల భక్తులు తమ వాహనాలను రోడ్డుపై నిలిపివేయడంతో ట్రాఫిక్ సమస్య జఠిలం అవుతోంది. భారీ వాహనాలు కూడా రాఘవేంద్ర సర్కిల్ మీదుగా వెళ్తున్నందున సమస్య తీవ్రంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి శ్రీమఠం యాజమాన్యంతో చర్చించి పార్కింగ్ సదుపాయం కల్పించాలని భక్తులు, గ్రామస్తులు కోరుతున్నారు.


ట్రాఫిక్‌తో ఇబ్బంది పడుతున్న వాహనదారులు


మాట్లాడుతున్న నాయకులు

ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి

- ముస్లిం నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

ముస్లింల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని ముస్లిం నాయకులు తెలిపారు. గురువారం ఆదోనిలో వారి కార్యాలయంలో ఆదోని ముస్లిం జాయింట్ యాక్షన్ అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి కార్యదర్శి నూర్ అహ్మద్, కో కన్వీనర్‌గా కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు ఎమ్‌డి.నూర్ ఎన్నికయ్యారు. సభ్యులుగా ఎఐఎంఐఎం ఆదోని ఇన్‌ఛార్జీ జునైద్, బి.నాసిర్, ఎంహెచ్‌పిఎస్ నాయకులు సయ్యద్ వసీం ఖాద్రీ, ఎస్‌డిపిఐ నాయకులు సద్దాం హుస్సేన్, నాసిర్, కాంగ్రెస్ నాయకులు ఫారుక్, హెచ్ఆర్ఎఫ్ నాయకులు జిక్రియా, ఖాదర్, సిపిఐ నాయకులు ఇర్షాద్ ఎన్నికయ్యారు. ఆదోని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీకి న్యాయ సలహాదారులుగా (లీగల్ అడ్వయిజర్‌గా) న్యాయవాది ఎస్‌పి.సద్దాం హుస్సేన్ వ్యవహరిస్తారని నాయకులు తెలిపారు. జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ నూర్ అహ్మద్ మాట్లాడారు. మతసామరస్యాన్ని పెంపొందించేందుకు ఆదోని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ పనిచేస్తుందని తెలిపారు.

భూ సమస్యల పరిష్కారమే ధ్యేయం : తహశీల్దార్

ప్రజాశక్తి - హోళగుంద

భూ సమస్యలు పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తహశీల్దార్ సతీష్, డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్ తెలిపారు. గురువారం హోళగుందలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఏ రైతు కూడా భూ సమస్యతో బాధపడకూడదని రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని, భూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. సరైన రికార్డులు కలిగి ఉన్న రైతులు సదస్సులో దరఖాస్తు చేసుకుంటే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. భూ సరిహద్దు సమస్యలు కూడా త్వరలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు.

కూటమి ప్రభుత్వంతోనే రైతు సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య తెలిపారు. రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ సతీష్‌కు శాలువా, పూలమాల వేసి సన్మానించారు. నాయకులు తోకా వెంకటేష్, మిక్కిలినేని అయ్యప్ప, తుంబలం గాదిలింగ, బాగోడి రాముడు, మంజునాథ్, హెచ్.బసప్ప, వలీ, మోయిన్ పాల్గొన్నారు.


తహశీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

సంగోళ్లి రాయన్న విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పెద్దహరివాణం గ్రామంలోని బస్టాండ్ సర్కిల్‌లో సంగోళ్లి రాయన్న విగ్రహ ప్రతిష్టాపనకు గురువారం భూమి పూజ చేశారు. మెడికల్ నాగరాజ్, గర్జప్ప, గుర్లింగప్ప, హనుమంతప్ప, బసవరాజ్, నాగప్ప, చింతపుడి గర్జప్ప మాట్లాడారు. నరసారెడ్డి, మల్లికార్జున, మార్ల బండి రంగస్వామి, ప్రకాష్, సంతోష్, నిర్మల్ రెడ్డి, కపటి రంగస్వామి, సిఆర్‌పి హుస్సేనప్ప పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న గ్రామస్తులు